





# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 183

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 30 నవంబరు 2023


## పలు పరిశ్రమలకు శంకుస్థాపన, భూమి పూజ





**అమరావతి,కలంకౌంటర్ :** పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పలు పరిశ్రమలకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపనలు, భూమిపూజ చేసిన సీఎం వైయస్.జగన్. పరిశ్రమలు,వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్ కుమార్, హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ ఎం ఎం నాయక్, పరిశ్రమలశాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వరరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు హాజరు.



## క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన సీఎం జగన్








**గుంటూరు,కలంకౌంటర్ :** క్లీనింగ్ యంత్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్యాంప్ ఆఫీసు వద్ద జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మురుగునీరు, చెత్త నిర్మూలన వాహనాలను అందుబాటులోకి తెచ్చింది. స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు100 మురుగు శుద్ధి వాహనాలను ఏపీ ప్రభుత్వం అందజేసింది.

## అట్టడుగు వర్గాల రాజకీయ సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

- సోషల్ మీడియాలో రకరకాలుగా వస్తున్న వార్తలు వాస్తవం కాదు
- ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి
- బీసీల ఐక్యత-సమగ్ర అభివృద్ధిపై బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశం



**విజయవాడ,కలంకౌంటర్ :** అట్టడుగు వర్గాల రాజకీయ సాధికారత సాధించడమే సీఎం జగన్ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఆర్థిక వెనకబాటుతనం పోగొట్టాలన్నదే సీఎం జగన్ ఆలోచన అని స్పష్టం చేశారు. ఏపీలో పార్లమెంట్ ఎన్నికలతో పాటే ఎలక్షన్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో రకరకాలుగా వస్తున్న వార్తలు వాస్తవం కాదని వెల్లడించారు. బీసీల ఐక్యత-సమగ్ర అభివృద్ధిపై బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రపంచం, కాలం మారుతున్నప్పుడు మనమూ మారాలని సజ్జల చెప్పారు. అవకాశాలు పెరుగుతున్నప్పుడు సాంకేతికత వచ్చినపుడు కులవృత్తులు కూడా మారుతాయని పేర్కొన్న ఆయన కత్తెర్లు, ఇస్త్రిపెట్టెలు ఇచ్చి సరిపెట్టుకోమంటున్న చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలా? లేక మారుతున్న భవిష్యత్ వైపు అడుగులు వేయిస్తున్న జగన్ కావాలా? అనేది ఆలోచించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఒకటి కాదు మూడు చేస్తామని చెప్తాడు. జగన్ రూపాయి చేస్తే చంద్రబాబు పది చేస్తానంటారు. ప్రభుత్వం వల్ల మేలు జరిగిందని నమ్మితేనే ఓట్లేయమనే నాయకుడు జగన్ మాత్రమే. ఇలాంటి వారిని రాజకీయాలలో ఎప్పుడైనా చూశారా?. బీసీల అభ్యున్నతికి జగన్ ఏం చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అట్టడుగు వర్గాలు సొంతంగా ఎదగాలనేది సీఎం జగన్ ఆలోచన. అగ్రవర్ణాలతో పోటీ పడే స్థాయికి వచ్చేలా చేయూతనిస్తున్నారని సజ్జల తెలిపారు.


## 8 జిల్లాల కలెక్టర్‌లు వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు

- ఆ ఎనిమిది జిల్లాల కలెక్టర్లు జాగ్రత్తగా ఉండాలి
- శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, అన్నమయ్య, బాపట్ల, తిరుపతి తదితర జిల్లాల కలెక్టర్‌లపై ఫిర్యాదు
- ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసిన టీడీపీ ప్రతినిధి బృందం

**వెలగపూడి,కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వ వైఖరి దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని టీడీపీ ప్రతినిధి బృందం కలిసింది. అనంతరం అచ్చెన్న మీడియాతో మాట్లాడుతూ వ్యవస్థ మీ చేతుల్లో పెట్టుకొని ఓడిపోతామని దుర్వినియోగం చేస్తున్నార న్నారు. ఏపీలో 8 జిల్లాల కలెక్టర్‌లు వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని.. వారిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫార్మ్ 6, 7, 8 డుప్లికేట్‌లపై తాము పట్టిన అప్లికేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. పరిటాల సునీత 20 వేల ఓట్లు బోగస్ ఉన్నాయని చెపితే ఫామ్ 7 పెట్టమని కలెక్టర్ చెప్పారన్నారు. అదే జిల్లా ఉరవకొండలో మాత్రం 10 వేల ఓట్‌లు తీసేశారన్నారు. రెండు చోట్ల కలెక్టర్ ఒక్కరే అని చెప్పారు. 17 నియోజకవర్గాల్లో ఆధారాలతో సహా వైసీపీ ఓట్లు అక్రమాలపై ఫిర్యాదు చేశామన్నారు. 8 జిల్లాల కలెక్టర్‌లు చేస్తున్న తప్పులు అన్ని రికార్డ్ అవుతున్నాయని, మీరు జాగ్రత్తగా ఉండాల



న్నారు. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, అన్నమయ్య, బాపట్ల, తిరుపతి తదితర జిల్లాల కలెక్టర్‌లపై ఫిర్యాదు చేశామని అచ్చెన్నాయుడు వెల్లడించారు.








# ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు



**వెలగపూడి,కలంకౌంటర్ :** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాని వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం కలిశారు. ఓటర్ల జాబితా అవకతవకలు, టీడీపీ నేతల అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌ని కలిసిన వారిలో మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే ప్రజా ప్రభుత్వం సాధ్యం



**మధిర,కలంకౌంటర్ :** మండలంలోని తొండల గోపారం, సాయిపురం మధిర శాసనసభ్యులు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డీ చేబ్రోలు కృష్ణ, షేక్ కన్నం సాహెబ్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ అస్తం గుర్తుపై ఓట్లు వేయాలని ఏవీఎం నమోనా లోగల హస్తం గుర్తుపై ఓటు ముద్ర వేసి గెలిపించాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భట్టి విక్రమార్క ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం ఉందని మధిర నియోజకవర్గ అభివృద్ధి బట్టి విక్రమార్కతోనే సాధ్యమని ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే రైతులు కార్మికులు కర్షకులు ఉద్యోగులు నిరుద్యోగులు సబ్బండ వర్గ ప్రజలకు మేలు చేకూర్చుతుందని అద్దంకి రవికుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో కాసిబోయిన శ్రీనివాసరావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ కాశీబోయిన లక్ష్మణ్ బాబు షేక్ వికాస్ షేక్ నాగుల్ భాష పెసరమల్లి వెంకటేష్ శివ అయ్యప్ప దాసు నాగేశ్వరరావు పిక్కిలి శివ కాశి బోయిన శేషు కుమార్ ఆకాష్ బుల్లోడు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నలూరు ఎస్ ఐ సాంబశివయ్య ని కలిసిన టిడిపి, జనసేన నాయకులు




**పొన్నలూరు, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం ఎస్ ఐ సాంబశివయ్య ని మర్యాదపూర్వకంగా కొండపి నియోజకవర్గం టీడీపీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్టిబోయిన మల్లికార్జున యాదవ్ , కొండపి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, టిడిపి నాయకులు మాదాల చంద్ర, ఉన్నం శ్రీను, వెంకట్రావు లు కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం - జెసి కూర్మానాద్



**కందుకూరు,కలంకౌంటర్ :** అర్జీదారులు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు.బుధవారం ఉలవపాడు ఎన్ జె డి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జెసి కూర్మనాథ్, సబ్ కలెక్టర్ శోభిక, జడ్పీ సీఈవో చిరంజీవి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను నిర్ణీతకాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మే 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అందులో భాగంగానే గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉలవపాడు లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. రెవెన్యూ , సర్వే,వారసత్వం భూముల మ్యూటేషన్లు, ఇళ్ల స్థలాలు, రోడ్లు,మౌలిక వసతుల కల్పన మొదలైన సమస్యలపై 80 అర్జీలను ప్రజలు అందజేశారని, నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నుడావిసి బాపిరెడ్డి, సిపిఓ సాలెం రాజు, హౌసింగ్, డ్వామా పీడీలు నాగరాజు, వెంకట్రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవి సుబ్బారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నిర్మలాదేవి, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దళిత శంఖారావం విజయవంతం చేయాలి

● కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, ధమన కాండను నిరసిస్తూ రేపు విజయ వాడ బెంజ్ సర్కిల్ లో గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కన్వెన్షన్ లో అఖిలపక్ష దళిత సంఘాల దళిత శంఖారావంను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మేనమామ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండను చూడలేకపోతున్నాడా? అని అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని వారు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకుండా వారి సొంత రాజకీయ ప్రయోజనం కోసం ఉండడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగాఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై మరణ హెూమం సృష్టిస్తుందని అందుకు నిదర్శనమే తన సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేయడం, అలాగే మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నీ పోలీసుల చేత చిత్రహింసలు పెట్టి వారి మరణానికి కారణం అయ్యాడని,అదేవిధంగా మొన్న ఈ మధ్యలో జరిగిన నలుగురు రెడ్డి సామాజిక యువకులు దళిత యువకుడ్ని బాగా చిత్రి హింసలు పెట్టి దాహం అడిగినందుకు అతని నోట్లో మూత్రం పోసిన ఈ వైసీపీ ప్రభుత్వ దళిత మంత్రులు నోరు మెదపడం లేదని అన్నారు. తన సొంత పార్టీలోనే రాష్ట్ర ఎస్సీ కమీషనర్ విక్టర్ ప్రసాద్ స్వయంగా ఈ వైసీపీ ప్రభుత్వ దూరంగాతకు నేను కూడా బలి అయ్యానని బహిరంగగా చెప్పుకోవడం ఈ వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఎస్సీ లను ఎంతలాగా హింసిస్తుందో తెలుస్తుందని అన్నారు. అదేవిదంగా కార్పొరేటర్ దేవరపల్లి అనిత మాట్లాడుతూ ఈ వైస్సార్సీపీ ప్రభుత్వంలో దగా పడిన ప్రతిఒక్క దళితులు రేపు దళిత శంకరవం కు వచ్చి విజయవంతం చేసి రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డి ని గద్దె దించి దళితుల పంతం –వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్సీ అధికార ప్రతినిధి కలపాల కిషోర్, చీలి సుమన్,టౌన్ మహిళా ప్రెసిడెంట్ నలిగిలి వసంత కుమారి, చిట్టూరు యువరాజు, జుజ్జువరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారుదళిత శంఖారావం విజయవంతం చేయాలి–కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ. ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, ధమన కాండను నిరసిస్తూ రేపు విజయవాడ బెంజ్ సర్కిల్ లో గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కన్వెన్షన్ లో అఖిలపక్ష దళిత సంఘాల దళిత శంఖారావంను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మేనమామ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండను చూడలేకపోతున్నాడా? అని అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని వారు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకుండా వారి సొంత రాజకీయ ప్రయోజనం కోసం ఉండడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగాఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై మరణ హెూమం సృష్టిస్తుందని అందుకు నిదర్శనమే తన సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేయడం, అలాగే మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నీ పోలీసుల చేత చిత్రహింసలు పెట్టి వారి మరణానికి కారణం అయ్యాడని,అదేవిధంగా మొన్న ఈ మధ్యలో జరిగిన నలుగురు రెడ్డి సామాజిక యువకులు దళిత యువకుడ్ని బాగా చిత్రి హింసలు పెట్టి దాహం అడిగినందుకు అతని నోట్లో మూత్రం పోసిన ఈ వైసీపీ ప్రభుత్వ దళిత మంత్రులు నోరు మెదపడం లేదని అన్నారు. తన సొంత పార్టీలోనే రాష్ట్ర ఎస్సీ కమీషనర్ విక్టర్ ప్రసాద్ స్వయంగా ఈ వైసీపీ ప్రభుత్వ దూరంగాతకు నేను కూడా బలి అయ్యానని బహిరంగగా చెప్పుకోవడం ఈ వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఎస్సీ లను ఎంతలాగా హింసిస్తుందో తెలుస్తుందని అన్నారు. అదేవిదంగా కార్పొరేటర్ దేవరపల్లి అనిత మాట్లాడుతూ ఈ వైస్సార్సీపీ ప్రభుత్వంలో దగా పడిన ప్రతిఒక్క దళితులు రేపు దళిత శంకరవం కు వచ్చి విజయవంతం చేసి రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డి ని గద్దె దించి దళితుల పంతం –వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్సీ అధికార ప్రతినిధి కలపాల కిషోర్, చీలి సుమన్,టౌన్ మహిళా ప్రెసిడెంట్ నలిగిలి వసంత కుమారి, చిట్టూరు యువరాజు, జుజ్జువరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన కేవలం వైసీపీ తోనే సాధ్యం:ఎం ఎల్ ఏ కోనా రఘుపతి





**కర్లపాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** రాష్ట్రం లో సంక్షేమ పథకాలతో ప్రజా పాలన కేవలం వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుంది అని ఎం ఎల్ ఏ కోనా రఘుపతి అన్నారు. మండలంలోని దిండు వారి పాలెం పంచాయి తీ లో నూతన సచివాలయ ప్రారంభం, రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్య మంత్రిఎందుకు కావాలి?,పల్లె నిద్ర కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిండు వారిపాలెం గ్రామ పంచాయితీలో ని బిడారు దిబ్బ గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీ తో భారీ టపాసులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.తదుపరి వైసీపీ పార్టీ జండా ను ఆవిష్కరించారు. సచివాలయ ఆవరణలో మొక్కలు నాటి గ్రామస్తుల తో మాట మంతి నిర్వహించారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమం లో కోనా రఘుపతి మాట్లాడుతూగాంధీ కలలు కన్న స్వరాజ్యానికి 2019లో అడుగు పడింది అన్నారు.దీనికి నిదర్శనంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయటం తొలి మెట్టు అన్నారు.దిండు వారి పాలెం గ్రామంలో నూతన సచివాలయం పరమానంద కుమార్ ఎంతో అద్భుతంగా రూపొందించారు అన్నారు. ప్రశాంత వాతావరణం లో సచివాలయ నిర్మాణానికి స్థలాన్ని దానం గా పాములపాటి వెంకటేశ్వర రెడ్డి(మాజీ సర్పంచ్)జ్ఞాపకర్ధం అల్లుడు శివారెడ్డి, మనుమడు లు దుండి ఎదుకొండలరెడ్డి, వెంకటేశ్వరెడ్డి ఇవ్వటం అభినందించదగ్గ విషయం అన్నారు. పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు అన్న విధంగా నేడు గ్రామాలు అబివృద్ధి చెందాయన్నారు .సచివాలయ నిర్మాణం వలనపరిపాలన సౌలభ్యం జరిగి అబివృద్ధి క్షేత్ర స్థాయి నుండి జరగటానికి సాకారం అవుతుందిఅన్నారు.అంబేత్కర్ చెప్పినట్లు సమ సమాజ స్థాపన, అందరిని గౌరవాన్ని ఇవ్వాలి అనే విధంగా తమ పార్టీ సిద్ధాంతాలు ఉన్నాయి అన్నారు.మహిళల పురోగతి అనేక రంగాలలో శిక్షణ ఇచ్చి వారి అబివృద్ధి వారి చేతుల్లో నే ఉంచిన ఘనత తమ పార్టీ కె దక్కుతుంది అన్నారు.దీనికి సంబంధించి పేదవాడికి నేరుగా నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందించమన్నారు.అందరికి ఆదర్శంగా ఆంధ్ర రాష్ట్రం విరజిల్లుతుంది అన్నారు. కరోన సమయంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా కరోన ఉన్న ప్రాంతాలలో ప్రజలకు సేవ చేసి కరోన సమస్య తీరే వరకు ప్రజలకు అండగా తమ ప్రభుత్వం నిలిచింది అన్నారు. అప్పుడు మిగిలిన రాష్ట్రాలకు ఆంధ్ర రాష్ట్రం ఆదర్శంగా ఉంది అన్నారు. డబ్బులు నేరుగా పేదలకు ఇవ్వటం ద్వారా ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది అన్నారు.గత ప్రభుత్వం హయం లో జి ఎస్ టి16వ స్తానం ఉన్న రాష్ట్రం ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం3వ స్తానం లో నిలిచింది అన్నారు. తలసరి ఆదాయంలో కూడా రాష్ట్రం ముందుంది అన్నారు..ప్రతిపక్ష పార్టీ కి నియమం నిబద్ధత లేదు అని విమర్శలు గుప్పించారు.. పేదలకు సంక్షేమం తప్పు అన్న వాళ్ళు ఇప్పుడు జగన్మోహన్ ను అనుసరించటం విడ్డూరంగా ఉంది అన్నారు.ప్రతిపక్ష పార్టీ వారి మ్యానిఫెస్టోలో ఒక్క అంశం కూడా అమలు చేయకుండ ప్రజలను నయవంచన చేసింది నిజం కాదా అని సభ సాక్షిగా ప్రశ్నలు సంధించారు.తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను99శాతం నెరవేర్చి ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత తమకే దక్కుతుంది అన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాల రద్దు వైసీపీ మూడు విడతల్లో చేసి వాగ్దానం నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నాం అన్నారు.కొత్త రెడ్డి పాలెం స్మశానం కు రహదారి కోసం ఎన్నో తరాలు గా ఎదురుచూస్తున్న సాధ్యం కాలేదు అన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ హయం లో రహదారి నిర్మాణానం చేసాం అన్నారు. అబివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయటమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రజలు కళ్ల బొల్లి మాటలు విని ప్రజా సంక్షేమం ఇష్టం లేని చంద్రబాబు కు రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అంటే ఇక్కడ కోనా రఘుపతి ని గెలిపించాలి అన్నారు. .వైసీపీ పార్టీ కార్యక్రమాలు నిబద్ధత తో అంకిత భావం తో నిర్వహిస్తున్న సర్పంచ్ పులుగు గోవిందమ్మ ముని రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సీతా రామి రెడ్డి, సర్పంచ్ పులుగు గోవిందమ్మ ముని రెడ్డి, శంకర్ రెడ్డి, పరమానంద కుమార్,సాగర్,ఎంపీటీసీ లు ఆసీఫ్, అక్కల వాణి, బుల్లియ్య, లక్ష్మారెడ్డి, సదా శివారెడ్డి, కత్తి కిరణ్ కుమార్, నాగరాజు, అమీర్ బేగ్, హరిరాజు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మెట్ల దారిపై రేకుల నిర్మాణానికి శంకుస్థాపన



**సింగరాయకొండ, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా పాత సింగరాయకొండ గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వరాహ నరసింహస్వామి దేవస్థానం మెట్ల దారిపై రేకుల నిర్మాణం పనులకు బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు తో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించిరేకుల నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మెట్లపై రేకుల నిర్మాణానికి 14 లక్షల రూపాయలు అందజేశారని తెలిపారు. మాగుంట కుటుంబం అంటేనే సేవా కార్యక్రమాలకు ముందుంటారు, అటువంటి మాగుంట కుటుంబం వారికి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఉండాలని డాక్టర్ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ మాధవరావు ఆధ్వర్యంలో ఆలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ మధ్యనే గోశాలను రంగనాయకుల సహాయ సహకారంతో నిర్మించామని తెలిపారు. గత కొన్ని నెలల నుండి గిరి ప్రదక్షిణం మొదలైందని తెలిపారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనిఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, పాలక మండల సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు గాదంశెట్టి గుప్తా, కొత్తూరి శ్రీ రంగనాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# పేదల జీవితాలు బాగుపడేవరకు ఈ సంక్షేమం కొనసాగుతుంది

**కందుకూరు,కలంకౌంటర్ :** పేదలు గెలిచే వరకు, వారి జీవితాలు బాగుపడేవరకు సంక్షేమం అనే యుద్ధం పేదరికం పై కొనసాగుతుంది అని జెసి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు స్థానిక నల్లమల్లి వారి తోట సచివాలయం వద్ద జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఫలితాలు వస్తున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమానికి మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలి అని జగనన్న సంకల్పం అని అన్నారు స్థానిక సచివాలయం కన్వీనర్లు చనమాల కోటేశ్వరరావు, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, చీమకుర్తి నాగమణి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా పని చేస్తున్నారు అని అన్నారు ముందుగా సచివాలయం పరిధిలో సంక్షేమ అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం కేటాయించి అమలు చేసిన వివరాలు తెలిపే డిస్ప్లే బోర్డు ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం బృందావనం కూడలిలో జెండా ఆవిష్కరణ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ చేశారు క్లస్టర్ 7 లో డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు సేకరించారు ఈకార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతలు గణేషం గంగిరెడ్డి గేరామనోహర్, జాజుల కోటేశ్వరరావు, పాశం కొండయ్య,యడ్ల నరసింహ రెడ్డి, జమ్మలమడుగు మురళీ,మద్దాళీ జగదీష్,పంది నరసింహ, రేణమాల అయ్యన్న ,షేక్ రహీం, ద్రోణాదుల చైతన్య , మల్లెబోయిన శివకృష్ణ గృహ సారథులు వాలంటీర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న జనసేన విస్తృత స్థాయి సమావేశం



**మంగళగిరి,కలంకౌంటర్ :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిసెంబర్ 1వ తేదీన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 3గం.కు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం ప్రారంభమవుతుంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొంటారు. పార్టీ పిఏసీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా, నగర అధ్యక్షులు, నియోజకవర్గాల బాధ్యులు, అనుబంధ విభాగాల ఛైర్మన్లు, వీర మహిళా విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు విస్తృత స్థాయి సమావేశంల్లో పాల్గొంటారు. ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే అంశంపై దిశానిర్దేశం చేస్తారు. జనసేన %--% టీడీపీ క్షేత్ర స్థాయిలో సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్ల జాబితాలు పరిశీలన తదితర విషయాలపై చర్చిస్తారు.

# ఇసుకలో జగన్ వేల కోట్లు దోచేశాడు : మాజీ మంత్రి దేవినేని ఉమ



**విజయవాడ,కలంకౌంటర్ :** సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేకుండా చేసిన ముఖ్యమంత్రి జగన్ ఇసుకలో వేల కోట్లు దోచేశాడని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శించారు. ఇసుక టెండర్ సొమ్ములో సగం మాయమయిందని అన్నారు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన వందల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. ఇసుక కాంట్రాక్ట్ గడువు మే నెలతోనే పూర్తయిందని చెప్పారు. ఆరు నెలలుగా ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ్ముడి కోసం కోల్ కతా కేంద్రంగా రహస్య తతంగం నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన వందల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు.

# రోడ్లపై తట్ట మట్టైనా వేయని వైసీపీ ప్రభుత్వం...

● శ్రమదానంతో రోడ్లను మనమే బాగు చేసుకుందాం...!

● ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు, కలంకౌంటర్ :** గుంతలుగా మారిన రోడ్లపై తట్టాడు మట్టిని వేయని వైసిపి ప్రభుత్వం అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం... కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం పరిధిలో పర్యటించారు. అబకల దొడ్డి పంచాయతీ కాకర్ల వంక గ్రామంలో గత తెలుగుదేశం ప్రభుత్వం రోడ్లు వేయిస్తే ఆ రోడ్లపై గుంతలు పడితే తట్టెడు మన్ను కూడా వేయాలని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ భరత్ తరచూ కుప్పంకు చంద్రబాబు ఏమి చేశారని ప్రశ్నించడం మానేసి గత అభివృద్ధిని కొనసాగించాలని హితువు పలికారు. ఎమ్మెల్సీ భరత్ కు చిత్తశుద్ధి ఉంటే కాకర్ల వంక గ్రామంలో సిసి రోడ్లు వేసి నిరూపించుకోవాలన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన శ్రమదానం కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించిన ఈ రోడ్డును బాగు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు చేయి చేయి కలుపుతూ కాకర్లవంక గ్రామంలోని రోడ్లపై పడి ఉన్న గుంతలను పుడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రమదానం కార్యక్రమంలో తమ గ్రామ రోడ్డును బాగు చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం జగన్ ను కలిసిన జర్మనీ సంస్థ ప్రతినిధులు





**అమరావతి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన జర్మనీకి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల తయారీ సంస్ధ పెప్పర్ మోషన్ సీఈవో ఆండ్రియాస్ హేగర్, ప్రతినిధి బృందం చిత్తూరు జిల్లా పుంగనూరులో రూ. 4,640 కోట్లతో 800 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సు, ట్రక్ క్లస్టర్ యూనిట్‌ను ఏర్పాటుచేయనున్న పెప్పర్ మోషన్, అతి త్వరలో భూమిపూజకు సిద్దమవుతున్న కంపెనీ గ్రీన్ ఎనర్జీకి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామిక విధానాలు, సింగిల్ విండో అనుమతులు, పారదర్శక విధానాలపై పెప్పర్ మోషన్ ప్రతినిధులతో చర్చించిన సీఎం వైఎస్ జగన్ ఏడాదికి 30,000 ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులు తయారీ సామర్ధ్యం, ఇంటిగ్రేటెడ్ వర్టికల్ ప్రొడక్షన్ ఫెసిలిటీ ఏర్పాటుచేయనున్న పెప్పర్ మోషన్, 20 జీడబ్ల్యూహెచ్ సామర్ధ్యం గల బ్యాటరీల నుంచి ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల తయారీ, అంతర్జాతీయ ప్రమాణాలతో యూనిట్ ఏర్పాటు, డీజిల్ బస్సులు, ట్రక్కులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రిట్రో ఫిట్టింగ్, 20 జీడబ్ల్యూహెచ్ సామర్ధ్యం ఉండే బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుచేయనున్నట్లు సీఎంకి తెలిపిన పెప్పర్ మోషన్ సీఈవో జర్మనీ ప్రధాన కేంద్రంగా ఏర్పాటైన పెప్పర్ మోషన్ యూరప్, యూఎస్ఏ, మెక్సికో, చైనాలో విస్తరణ, లీడింగ్ గ్లోబల్ కార్పొరేషన్స్‌తో పార్టనర్‌షిప్ ఏపీలో ఏర్పాటుచేస్తున్న యూనిట్‌కు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం, ప్రభుత్వ సహకారంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పెప్పర్ మోషన్ సీఈవో, ఏపీలో ఏర్పాటుచేస్తున్న గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ఏషియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా వంటి దేశాల్లోని పెప్పర్ భాగస్వామ్యులకు కూడా ఇక్కడి నుంచే సేవలు 8,100 మంది ఇంజినీర్లు, టెక్నీషియన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ సమావేశంలో పాల్గొన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డాక్టర్ మథియాస్ కెర్లర్ (పెప్పర్ మోషన్ సీటీవో), ఫైనాన్స్ డైరెక్టర్ ఉవే స్టెల్లర్, ఉర్త్ ఎలక్ట్రానిక్ ఇండియా ఎండీ హర్ష ఆద్య, పెప్పర్ మోషన్ సీఐవో రాజశేఖర్ రెడ్డి నల్లపరెడ్డి, సీఎస్‌వో సత్య బులుసు, సీసీవో రవిశంకర్, అసోసియేట్ శ్రీధర్ కిలారు, సీఎంవో అధికారులు.

# పొగాకు రైతులకు న్యాయం చేయండి - నళినీ దేవి

**• బోర్డు అధ్యక్షుడు యశ్వంత్ కుమార్ కు నళినీ దేవి విన్నపం • బిజెపి కార్యాలయాన్ని సందర్శించిన యశ్వంత్ కుమార్....**



**కందుకూరు,కలంకౌంటర్ :** రానున్న వ్యవసాయ సీజన్ లోకందుకూరు నియోజక వర్గ పొగాకు రైతులను ఆదుకునేందుకు భారత పొగాకు బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉన్నత స్థాయి నుంచి బోర్డు అధికారులకు సహాయ సహకారాలను అందించాలని బిజెపి రాష్ట్ర మీడియా విభాగం ప్యానలిస్ట్, కందుకూరు నియోజక వర్గ బిజెపి ఇంఛార్జి ఉన్నం నళినీ దేవి విజ్ఞప్తి చేశారు. భారత పొగాకు బోర్డు అధ్యక్షుడు చిడిపోతు. యశ్వంత్ కుమార్ రాకను పురస్కరించు కొని ఆమె రైతుల పక్షాన ఆయన్ను కలిశారు. కందుకూరు నియోజక వర్గంలో ప్రధానంగా పొగాకు సాగు చేయడం ద్వారానే రైతులు, వ్యవసాయ కూలీలు జీవనోపాధిని పొందుతున్నారని ఆమె అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొగాకు రైతులను ఆదుకోవాలని నళినీ దేవి కోరారు. ఈ సందర్భంగా నళినీ దేవి పొగాకు బోర్డు అధ్యక్షుడు యశ్వంత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం నళినీ దేవి విజ్ఞప్తి మేరకు యశ్వంత్ కుమార్ పట్టణం లోని బిజెపి కార్యాలయాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా చిడిపోతు యశ్వంత్ కుమార్ ను బిజెపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నళినీ దేవి తోబాటు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శులు పానెం గాంధీ, చుండి మురళీ దర్ ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు యస్. టీ . మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథం వైకుంఠం, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, ఘట్టమనేని హరిబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోన్నా దుల రాఘవ య్య, కార్య దర్శి వెల్లంపల్లి శ్రీధర్ ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు మాటూరి .రమేష్ నాయుడు, కందుకూరు గ్రామీణ ప్రాంత అధ్యక్షుడు చల్లా వెంకట రాజా వేల్పుల రాజా తదితరులు ఘనంగా సన్మానించారు.

# అనివేటి మండప నిర్మాణానికి రూ 25116/-లు విరాళం అందజేసిన పల్లపోతు మాల్యాద్రి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సుమారు 5 కోట్ల రూపాయలతో అమ్మవారి ఆలయం జీర్ణోదరణ కార్యక్రమం జరిగింది. అమ్మవారి ఆలయం ముందు సుమారు నాలుగు కోట్లతో నిర్మించే అనివేటి మండప నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. బుధవారం పొన్నలూరు గ్రామానికి చెందిన వార్త విలేఖరి పల్లపోతు మాల్యాద్రి వారి తండ్రి కీర్తిశేషులు నరసింహం జ్ఞాపకార్థం ధర్మపత్ని వెంకటసుబ్బమ్మ పేరుమీద పల్ల పోతు మాల్యాద్రి ధర్మపత్ని ప్రశాంతి వారి కుమారులు కార్తీక్ చౌదరి,ప్రదీప్ విరాళాన్ని అందజేశారు. మద్రాసు చెందిన సోముపల్లి కోటేశ్వరరావు ధర్మపత్ని శైలజ రూ 6500/-లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు కి అందజేశారు. ఈ సందర్భంగా ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు ఆవుల మాధవరావు,చక్కా వెంకట కేశవరావు,గెట్టిబోయిన మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆర్థిక చేయుత





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇటీవల 50 వడివిజన్ లో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ బాధిత కుటుంబాలకు 15,000, 15,000, చొప్పున రెండు కుటుంబాలకు 30,000వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసరాలు అందజేశారు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ 50 డివిజన్ ఇన్చార్జి రామి నాయుడు మరియు డివిజన్ జనసైనికుల సహకారంతో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు మా వంతు సహాయం అందించామని స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు తమవంతు ఈ కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గళ్ల తిమోతి, వంపుగడవలచౌదరి, డివిజన్ ఇన్చార్జిలు జనసేన పార్టీ నాయకులు భాదిత కుటుంబ సభ్యులతో పాటు 50 డివిజన్ 41 డివిజన్ జన సైనికులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే ముస్లింల అభివృద్ధి రాష్ట్ర టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ




**కందుకూరు,కలంకౌంటర్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు సూచన మేరకు నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జరిగిన ముస్లిం మైనార్టీల వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి చైర్మన్ ఎం ఏ షరీఫ్ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్టాక్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మాట్లాడుతూ స్థితిగతుల మీద మరియు ముస్లిం మైనార్టీలకు రావాల్సిన అనేక పథకాల మీద చర్చ జరిగింది. గత ఎన్నికలకు ముందు ఇప్పుడున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు సబ్ ప్లాన్ అంటూ మరియు ఇస్లామిక్ బ్యాంక్ అంటూ అనేక బూటకపు హామీలు ఇచ్చి మోసం చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడానికి ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని ముస్లింలను మోసం చేశాడు అధికార పీఠం ఎక్కిన తర్వాత ముస్లింలకు రావాల్సిన అన్ని పథకాలను ఆపేసి రాక్షసానందం పొందుతున్నాడని ఇటువంటి ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపడంలో ముస్లింలు అందరూ ఏకమై పనిచేయాలని రేపు రాబోయే ఎన్నికల్లో మన నాయకుడు అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయడంలో ముస్లింలు కీలకపాత్ర వహించాలని అలాగే ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ద్వారానే అభివృద్ధి చెందగలరని షేక్ రఫీ ప్రసంగించారు...

# సామాజిక సాధికార బస్సు యాత్ర కు పోటెత్తిన ప్రజలు













**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో వైసీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర కు ప్రజలు పెద్ద సంఖ్యలో రావడంతో ప్రధాన రహదారి జన సంద్రం అయింది. ఎం ఎల్ ఏ పేర్ని నాని ఆధ్వర్యంలో జరిగిన సభలో రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎం ఎల్ ఏ లు పి. అనిల్ కుమార్ యాదవ్,హాఫీజ్ ఖాన్, కైలే అనిల్ కుమార్ ప్రశంగించారు. వైసీపీ యూత్ విభాగం జోనల్ ఇంచార్జి పేర్ని కిట్టు ప్రత్యేక ఆకర్షణ గా నిలవగా ఈ కార్యక్రమం లో ఎం ఎల్ సి పోతుల సునీత, జెడ్పి చైర్మన్ ఉప్పాల హారిక, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతీ రాణి, పార్టీ నాయకులు షేక్ సలార్ దాదా, షేక్ అచ్చాభా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయం

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్









**ముమ్మిడివరం,కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ఆయన మాట్లాడారు. మాది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదు. నా పాదయాత్రను అడ్డుకోవడానికి వైసీపీ నేతలు చాలా ప్రయత్నాలు చేశారు. పిల్ల సైకోలు నన్నేమీ చేయలేరు. ఏ అధికారులైతే జగన్ మాట విన్నారో, వాళ్లంతా ఇప్పుడు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. చంద్రబాబు, పవన్ కలవకూడదని జగన్ విశ్వప్రయత్నాలు చేశారు. జైలులో చంద్రబాబును చూసి పవన్ కూడా బాధపడ్డారు. ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతూ మెమోలు ఇస్తున్నారు. మూడు నెలలు ఓపిక పట్టాలని వారిని కోరుతున్నానని లోకేశ్ అన్నారు. జగన్‌కు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో లోకేష్ మాట్లాడుతూ బాంబులకే భయపడని వాళ్లం కోర్టులు, కేసులకు భయపడతామా అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేతులు కలవకుండా కొన్ని శక్తులు విశ్వప్రయత్నం చేశాయన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మూడు నెలలు ఓపికగా ఉండండి. మన ప్రభుత్వం రాబోతుందని స్పష్టం చేశారు. విషపూరితమైన మందును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమ్ముతూ డబ్బులు దోచుకుంటున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మందును అమ్ముతున్న పాపం జగన్‌రెడ్డిని ఊరికే వదిలిపెట్టదని హెచ్చరించారు.

**అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు :** ఏపీలో నిశబ్ద యుద్ధం జరగబోతుందని చెప్పారు. చరిత్రలోనే 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి అని దెప్పిపొడిశారు. ఛార్జీలను అడ్డగోలుగా పెంచుతూ ఏపీలో జగన్‌రెడ్డి బాదుడే బాదుడుతో ముందుకెళ్తున్నారని అన్నారు. మాట ఇచ్చి మడమ తప్పిన వ్యక్తి ఈ సైకో జగన్ అని చెప్పారు. అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని ప్రకటించారు. దళితులకు రావాల్సిన 27 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి 100రోజుల్లో 27 దళిత సంక్షేమ పథకాలను మళ్లీ తీసుకువస్తామని వెల్లడించారు. జీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తామని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

**యువనేత లోకేష్ ను కలిసిన దళితులు :** ముమ్మిడివరం నియోజకవర్గం పల్లెపాలెం సెంటర్ లో ఎస్సీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

**నారా లోకేష్ ను కలిసిన మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు :** ముమ్మిడివరం నియోజకవర్గం అన్నంపల్లి సెంటర్ లో కోనసీమ జిల్లా మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్





**ఒంగోలు,కలంకౌంటర్ :** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ జన్మదినోత్సవం ప్రత్యేక సంచిక ఒంగోలు లో ఆవిష్కరించిన కుప్పం ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు.

# ఘనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ జన్మదిన వేడుకలు





**ఒంగోలు, కలంకౌంటర్ :** ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అబ్జర్వర్ కుప్పం ప్రసాద్ జన్మదిన వేడుకలు ఒంగోలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్య భవన్ నందు వాసవి సేవాదళ్, యువజన సంఘం వారు ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కోసి, వెండి కిరీటంతో, గజమాలతో కుప్పం ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లా ఆర్యవైశ్య సంఘాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్, ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, కోశాధికారి కొత్తూరి శ్రీ రంగనాయకులు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదెండ్ల వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి కే బ్రహ్మయ్య, కోశాధికారి బాదం కళ్యాణ్, యువజన సంఘం అధ్యక్షులు కొంజేటి సురేష్, ప్రధాన కార్యదర్శి పులిపాటి హరీష్ హరి,కోశాధికారి పేర్ల మురళి,ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చినగేపల్లి సురేష్, ఒంగోలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా, కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్,అమరావతి ఉదయ్ కుమార్, పానుగంటి సత్యనారాయణ, పానుగంటి మోహన్ రావు,పామూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏల్చూరి బాలకొండలరావు, ముప్పసాని రాఘవ, మస్తాన్,పబ్బిశెట్టి శీను, చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లాలోని ఇతర ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వాసవి విహార్ లో భాగవత సప్తాహంలో పాల్గొన్న దేవకి



శ్రీశైలంలో వాసవి విహార్ నందు స్వామి శ్రీ అశుతోషానంద్ గురూజీ మహారాజ్ నిర్వహిస్తున్న భాగవత సప్తహంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొన్నారు. అశుతోషానంద గురూజీ దేవకి దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవిహార్ నందు భాగవత సప్తాహం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేశంలో ఉన్న వాసవి సత్ర సముదాయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తాము ఎప్పుడూ ముందుంటామని అన్నారు. ఎవరైనా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేసే వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**-రవికుమార్,9346935672**






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com